www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

## అందుకే కాళేశ్వరం ప్రాజెక్టును మేడిగడ్డకు మార్చాం



హైదరాబాద్ జూన్ 06(సిద్దిపేట పవర్):

మేడిగడ్డ బ్యారేజీలో 2 పిల్లర్లు కుంగితే మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టు కూలినట్లు కాంగ్రెస్ నేతలు చెబుతున్నారని మాజీ మంత్రి, భారాస నేత హరీశ్‌రావు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఆయన తెలంగాణ భవన్‌లో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. మొత్తంగా ప్రాజెక్టు ద్వారా 20.33 లక్షల ఎకరాలకు నీరు అందించామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు మహారాష్ట్ర అభ్యంతరం చెప్పకుండా చర్చలు జరిపామని, ప్రభుత్వం ఏర్పడిన 45 రోజులకే మహారాష్ట్రకు వెళ్లి చర్చించి ఒప్పించామన్నారు.

“కాళేశ్వరం అంటే 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్‌స్టేషన్లు, 21 పంప్‌హౌస్‌లు, 203 కి.మీ సొరంగాలు, 1,531 కి.మీ గ్రావిటీ కాలువలు, 98 కి.మీ ప్రెజర్ మెయిన్స్, 141 టీఎంసీల స్టోరేజీ కెపాసిటీ, 530 మీటర్ల ఎత్తుకు నీటి ఎత్తిపోతలు. తమ్మిడిహట్టి నుంచి ఎల్లంపల్లికి నీరు ఎత్తిపోసేలా మొదట రూపకల్పన చేశారు. తమ్మిడిహట్టి వద్ద నీళ్లు తక్కువ ఉంటాయని ప్రాజెక్టును మేడిగడ్డకు మార్చాం. మేడిగడ్డ బ్యారేజీని 7 బ్లాకులుగా 85 పియర్లుగా నిర్మించారు. కాళేశ్వరం లేకుండా పంటలు పండాయని కాంగ్రెస్ చెబుతోంది. ఈ ప్రాజెక్టు వల్లనే యాసంగిలోనూ పంటలు పండాయి. ఈ ప్రాజెక్టుకు 3 వనరుల ద్వారా నీటి లభ్యత ఉంది. ఆ నీటితో వేలాది చెరువులు నింపొచ్చు. మేడిగడ్డ నుంచి మల్లన్న సాగర్ వరకు నిర్మించినవన్నీ వాడకంలోనే ఉన్నాయి. కాళేశ్వరం కింద కాలువ ద్వారానే 90 వేల ఎకరాలకు నీరు అందించొచ్చు.

సంపుటి: 01 | సంచిక: 80 | హైదరాబాద్ | ఆదివారం | 08-06-2025 | పేజీలు: 04 | వెల 2/-

# కాళేశ్వరం వైఫల్యానికి ప్రధాన కారణం కేసీఆర్, హరీష్ రావులే..

హరీష్ రావుపై మండిపడిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి..

మీ తప్పుడు నిర్ణయాలు,

కక్కుర్తి వల్లే తెలంగాణకు శాశ్వత నష్టం జరిగింది..

కాళేశ్వరం వైఫల్యానికి ప్రధాన కారణం

కేసీఆర్, హరీష్ రావులే: మంత్రి ఉత్తమ్





హైదరాబాద్ జూన్ 06(సిద్దిపేట పవర్):

బీఆర్ఎస్ తప్పుడు నిర్ణయాల వల్ల తెలంగాణ రాష్ట్రానికి శాశ్వత ఆర్థిక నష్టం ఏర్పడిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. హరీష్‌రావు తప్పుడు ప్రచారం చేస్తున్నందుకు క్షమాపణ చెప్పాలి అని డిమాండ్ చేశారు. గత ఐదేళ్లలో మేడిగడ్డ నుంచి ఎత్తిపోసిన 162 టీఎంసీ నీళ్లే.. అలాగే, కాళేశ్వరానికి మేడిగడ్డనే గుండె కాయ అనేది మీరే.. అలాంటప్పుడు మేడిగడ్డ నుంచి లిఫ్ట్ చేసిన నీళ్ళే ప్రామాణికం కాదా?.. అని ప్రశ్నించారు. 2019లోనే బ్యారేజీ నిర్మాణం పూర్తి అయ్యింది.. 20192020లో 61 టీఎంసీల నీళ్ళు, 202021లో 31.82 టీఎంసీల నీళ్ళు.. 2021 22లో 33 టీఎంసీల నీళ్లు.. 2022 23లో 25.97 టీఎంసీల

...మిగితా 2లో

## చేవెళ్లకు చుక్క నీరు రాదు..

మాయ మాటలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది..

ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు అనేది అసాధ్యమైనది..

బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి





## బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్రం ఏ నిర్ణయం తీసుకోలేదు!




## మేయర్ గద్వాల విజయలక్ష్మీకి ఫోన్ లో వేధింపులు..

అర్ధరాత్రి ఫోన్లు చేస్తూ బెదిరింపులకు పాల్పడిన ఆగంతకుడు..

కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న బంజారాహిల్స్ పోలీసులు..




## ఈటల వాంగ్మూలం అసత్యం

- కాళేశ్వరం కమిషన్ దగ్గర తన పేరు ప్రస్తావనపై స్పందించిన మంత్రి తుమ్మల..
- బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ కాళేశ్వరం కమీషన్ కు ఇచ్చిన వాగ్మూలం అసత్యం..
- కాళేశ్వరం నిర్మాణానికి నాకు సంబంధం లేదు: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు




## విద్యుత్ వినియోగం పెరిగింది..

- కర్నూలులో రెన్యువబుల్ ఎనర్జీ ప్లాంట్ ను సందర్శించిన తెలంగాణ డిప్యూటీ సీఎం..
- విద్యుత్ వినియోగం పెరిగింది.. భవిష్యత్ లో గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిని పెంచాల్సి ఉంది..
- సోలార్, విండ్, పంప్ స్టోరేజ్ విద్యుత్ ఉత్పత్తిని ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయి: భట్టి విక్రమార్క




# నేడే తెలంగాణ కేబినెట్ విస్తరణ..

కేబినెట్ లో కూడికలు, తీసివేతలపై కాంగ్రెస్ అధిష్టానం తీవ్ర కసరత్తు..

ఇద్దరు మంత్రులను తప్పించే ఆలోచనలో ఏఐసీసీ..

సామాజిక న్యాయం కూర్పులో భాగంగా మార్పులు చేర్పులు.




## జీహెచ్ఎంసీ పరిధిలోని బార్లకు భారీగా దరఖాస్తులు..

గ్రేటర్ పరిధిలోని 24 బార్ల టెండర్లకు 3668 అప్లికేషన్లు..

ఈ నెల 13న డ్రా పద్ధతి ద్వారా బార్ హోల్డర్స్ ఎంపిక కొనసాగనుంది..



సిద్దిపేట పవర్
తెలుగు దినపత్రిక
08.06.2025
ఆదివారం | హైదరాబాద్

# హైదరాబాద్: మేయర్ గద్వాల విజయలక్ష్మీకి ఫోన్ లో వేధింపులు..

- అర్ధరాత్రి ఫోన్లు చేస్తూ బెదిరింపులకు పాల్పడిన ఆగంతకుడు..
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న బంజారాహిల్స్ పోలీసులు..

**హైదరాబాద్ జూన్ 07(సిద్దిపేట పవర్):**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గద్వాల విజయలక్ష్మీకి ఫోన్□లో వేధింపులు. అర్ధరాత్రి ఫోన్లు చేస్తూ ఓ ఆగంతకుడు బెదిరింపులకు పాల్పడుదుతున్నాడు. మేయర్ తో పాటు ఆమె తండ్రి కే కేశవరావు అంతు చూస్తానంటూ బెదిరింపులు దిగుతున్నాడు. మిడ్ నైట్ లో కాల్స్ తో పాటు వాయిస్ మెసేజ్ లు చేసి బెదిరించిన దుండగుడు. బోరబండలో చనిపోయిన సర్దార్ కి సంబంధించిన వ్యక్తిగా సదరు వ్యక్తి చెప్పుకొచ్చాడు.

అయితే, అసభ్యకరమైన పదజాలంతో బెదిరింపులకు పాల్పడుతున్నాడంటూ పోలీసులకు ఫిర్యాదు చేసిన మేయర్ గద్వాల విజయలక్ష్మీ పీఆర్ఓ. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన బంజారాహిల్స్ పోలీసులు.. ఆగంతకుడు ఆచూకీ కోసం దర్యాప్తు చేస్తున్నారు.




# బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్రం నిర్ణయం తీసుకోలేదు..

- గతవారం బనకచర్లపై ఏపీ ప్రభుత్వం డీపీఆర్ ఇచ్చింది..
- కేంద్రం ఏపీ ప్రభుత్వం ఇచ్చిన డీపీఆర్ ను ఇంకా పరిశీలించలేదు..
- బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణ ఏవిధంగా నష్టం జరుగుతుందో..
- కేంద్రానికి లేఖ రాయాలని సీఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి సూచన..

**హైదరాబాద్ జూన్ 07(సిద్దిపేట పవర్):**

బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బనకచర్ల మీద కేంద్రం నిర్ణయం తీసుకోలేదు అని తేల్చి చెప్పారు. గోదావరి జలాల పంపిణీ మేరకు తెలంగాణకు అన్యాయం జరగవద్దు.. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని కోరుతున్నాను.. ఎందుకు బనకచర్ల ప్రాజెక్టును నిలిపి వేయాలనే దానిపై పూర్తి వివరాలతో జల వనరుల శాఖను కలవాలి అని కోరారు. బనకచర్ల ప్రాజెక్టు వలన తెలంగాణకి ఏ విధంగా నష్టం జరుగుతోందో డీటెయిల్డ్ గా లేఖ రాయాలని తెలంగాణ ప్రభుత్వానికి సూచనలు చేశారు. అయితే, గత వారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రానికి డీపీఆర్ ఇచ్చిందని అన్నారు. కేంద్రం ఇంకా ఆ రిపోర్ట్ పరిశీలించలేదు.. బనకచర్ల ప్రాజెక్ట్ రిపోర్ట్ చదవలేదు.. అధ్యయనం చేసిన తరువాత నిర్ణయం తీసుకుంటుంది.. కేంద్ర ప్రభుత్వం నిష్పక్షపాతంగా వ్యవహరిస్తోంది అని కిషన్ రెడ్డి తెలిపారు.

రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు ఎలిజిబిలిటీ వచ్చింది అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. త్వరలో అధ్యక్షుడి ఎన్నిక ఉంటుంది.. నేను మరోసారి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉండను.. సేవ్ తెలంగాణ నినాదంతో బీజేపీ ముందుకు వెళ్తుంది.. తెలంగాణలో అధికారమే లక్ష్యంగా ముందుకెళ్తాం అన్నారు. బీజేపీ నేతగా ఈటల రాజేందర్ ను కాళేశ్వరం కమిషన్ ముందుకు వెళ్లలేదు.. గత ఆర్థిక మంత్రిగా ఈటల విచారణకు వెళ్లారు.. బీజేపీ స్టాండ్ చెప్పాలని కమిషన్ అడగలేదు.. ఆర్థిక మంత్రిగా ఏం జరిగిందో ఈటల కమిషన్ ముందు వివరించారు.. ఇక, తుమ్మల నాగేశ్వర్ రావు ఆల్ పార్టీ మంత్రి.. బీఆర్ఎస్, టీడీపీ, కాంగ్రెస్ పార్టీలలో మంత్రిగా పని చేశారని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు.



# విద్యుత్ వినియోగం పెరిగింది..

- గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి పెంచాలి..
- కర్నూలులో రెన్యువబుల్ ఎనర్జీ ప్లాంట్ ను సందర్శించిన తెలంగాణ డిప్యూటీ సీఎం..
- విద్యుత్ వినియోగం పెరిగింది.. భవిష్యత్ లో గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిని పెంచాల్సి ఉంది..
- సోలార్, విండ్, పంప్ స్టోరేజ్ విద్యుత్ ఉత్పత్తిని ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయి: భట్టి విక్రమార్క

**హైదరాబాద్ జూన్ 07(సిద్దిపేట పవర్):**



తెలంగాణ ప్రభుత్వం నుంచి ప్రత్యేకంగా ఏపీలోని కర్నూలులో గ్రీన్ కో రెన్యువబుల్ ఎనర్జీ ప్లాంట్ చూశాను అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. విద్యుత్ వినియోగం పెరిగింది.. థర్మల్ విద్యుత్ ఖర్చు, కాలుష్యం కూడా పెరిగింది.. గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి పెంచాల్సి ఉందని పేర్కొన్నారు. సోలార్, విండ్, మౌంటెడ్ సోలార్, పంప్ స్టోరేజీ విద్యుత్ ఉత్పత్తిని ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయి.. 2025 న్యూ ఎంఎర్జీ పాలసీ తెచ్చాం..సింగరేణిలో బొగ్గు ద్వారా 20వేల మెగావాట్ల విద్యుత్ తెలంగాణలో ఉత్పత్తి చేయాలనుకుంటున్నాం అని భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు.

ఇక, గ్రీన్ కో యాజమాన్యం ప్లాంట్ చూడమని ఆహ్వానించింది అని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి అన్నారు. లక్ష కోట్ల పెట్టుబడికి తెలంగాణలో వివిధ సంస్థలతో ఎంఓయూలు జరిగాయి.. కర్నూలు వద్ద గ్రీన్ కో అండ్ గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి నాంది పలికింది.. సోలార్ పవర్ సూర్యాస్తమయం తరువాత ఉత్పత్తికి అవకాశం లేదన్నారు. ఉదయం ఉత్పత్తి అయ్యే సోలార్ పవర్ తో వాటర్ పంప్ చేసి రాత్రి అదే నీటితో విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారు.. 1680 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతుంది.. గ్రీన్ కో కంపెనీని అభినందిస్తున్నా.. ఇలా చేయడం ప్రపంచంలో మొదటిదని చెప్పుకొచ్చారు. పెట్టుబడిదారులు ముందుకొచ్చి జాతికి ఉపయోగపడే ప్రక్రియ చేపట్టాలి అని పిలుపునిచ్చారు. గ్రీన్ కో సంస్థ భారత జాతికి విద్యుత్ అందిస్తుంది.. జీడీపీ పెరిగి దేశ ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు.

# కాళేశ్వరం వైఫల్యానికి ప్రధాన కారణం కేసీఆర్, హరీష్ రావులే..

మొదటిపేజి తరువాయి

నీళ్లు ఉన్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

అయితే, 202324లో 8.93 టీఎంసీ నీళ్లు లిఫ్ట్ చేశారు అని మంత్రి ఉత్తమ్ కుమార్ చెప్పుకొచ్చారు. దీంట్లో వరద రాగానే సముద్రంలోకి వదిలిన నీళ్ళు 63 టీఎంసీలు.. ఐదేళ్లలో 99 టీఎంసీల నీళ్లతో 22 లక్షల ఎకరాలకు నీళ్లు ఎలా ఇచ్చావో చెప్పు అని ప్రశ్నించారు. మీ తప్పుడు నిర్ణయాలు, కక్కుర్తి వల్లే తెలంగాణకు శాశ్వత నష్టం జరిగింది అని మండిపడ్డారు. బేషరతుగా బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు వైఫల్యానికి ప్రధాన కారణం కేసీఆర్, హరీష్ రావులే అని మంత్రి ఉత్తమ్ ఆరోపించారు.



# జీహెచ్ఎంసీ పరిధిలోని బార్లకు భారీగా దరఖాస్తులు..

- గ్రేటర్ పరిధిలోని 24 బార్ల టెండర్లకు 3668 అప్లికేషన్లు..
- ఈ నెల 13న డ్రా పద్ధతి ద్వారా బార్ హోల్డర్స్ ఎంపిక కొనసాగనుంది..

**హైదరాబాద్ జూన్ 07(సిద్దిపేట పవర్):**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 24 బార్లు, మిగిలిన జిల్లాల్లోని నాలుగు బార్లకు సంబంధించిన దరఖాస్తులకు భారీ ఆదరణ లభించింది. మొత్తం 28 బార్ల టెండర్ కోసం 3,668 అప్లికేషన్లు వచ్చాయి. జీహెచ్ఎంసీ పరిధిలోని 24 బార్లకు 3,520 దరఖాస్తులు రాగా.. రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నిజామాబాద్ జిల్లాలోని నాలుగు బార్లకు 148 అప్లికేషన్లు వచ్చాయి. అయితే, రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్ పరిధిలోని జల్‌పల్లి మున్సిపాలిటీలోని ఒక్క బార్‌కు 57 దరఖాస్తులు, మహబూబ్‌నగర్‌లోని బార్‌కు 49, నిజామాబాద్ జిల్లా బోధన్‌లోని బార్‌కు 15 అప్లికేషన్లు వచ్చాయి.



అయితే, ఈ మొత్తం అప్లికేషన్ల ద్వారా ఎక్సైజ్ శాఖకు సుమారు రూ.36.68 కోట్ల ఆదాయం వచ్చినట్లు సమాచారం. జీహెచ్ఎంసీ పరిధిలోని 24 బార్లకు వచ్చిన దరఖాస్తులను ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ సి.హరికిరణ్ డ్రా ద్వారా బార్ల యజమానులను సెలక్ట్ చేస్తారు. జిల్లాల్లోని బార్లకు ఆయా జిల్లాల కలెక్టర్లు ఎంపిక చేయనున్నారు. ఈ నెల 13వ తేదీన డ్రా పద్ధతి ద్వారా బార్ హోల్డర్ ఎంపిక కొనసాగుతుందని రంగారెడ్డి డిప్యూటీ కమిషనర్ పి.దశరథ్ వెల్లడించారు. డ్రా పద్ధతిని ఎక్కడెక్కడ అనే విషయాన్ని ఒకటి రెండు రోజుల్లో తెలియజేస్తామని చెప్పుకొచ్చారు.

# చేవెళ్లకు చుక్క నీరు రాదు..

- ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు అనేది అసాధ్యమైనది..
- మాయ మాటలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది..
- బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**హైదరాబాద్ జూన్ 07(సిద్దిపేట పవర్):**

ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు అనేది అసాధ్యమైనది.. చేవెళ్ళకు ఒక చుక్క నీరు రాదు అని బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. కేవలం మాయ మాటలు కాంగ్రెస్ చెప్పింది.. కేసీఆర్ ఈ ప్రాజెక్ట్ ను రద్దు చేస్తారు అనుకుంటే.. అంబేద్కర్ పేరు తీసి కాళేశ్వరం అని పేరు పెట్టారు.. కాంగ్రెస్ ప్రభుత్వ డిజైన్ బాగానే ఉంది.. కానీ, కేసీఆర్ చేసిన డిజైన్ సరిగ్గా చేయలేదు.. కాళేశ్వరం డిజైన్ బాధ్యత పూర్తిగా కేసీఆర్ దే.. కేసీఆర్ ఏన్నో మాటలు చెప్పారు.. కాళేశ్వరం ప్రాజెక్టు డిజైనింగ్ చర్చలో హరీష్‌రావు గానీ ఈటల గానీ లేరు.. కాళేశ్వరం ప్రాజెక్టు ఇంజనీర్లది తప్పు.. కేసీఆర్ తానా అంటే తందాన అనే ఇంజనీర్ల ఉన్నారు.. ఈటలది ఒక చిన్న పాత్ర లేదు.. ఇంత పెద్ద అవినీతి జరిగిన ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదు అని చేవెళ్ల బీజేపీ ఎంపీ ప్రశ్నించారు.

అయితే, కాళేశ్వరం కమిషన్ ముందు ఈటల రాజేందర్ ఏం చెప్పారో తెలియదు అని కొండా విశ్వేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఇందులో ఈటల పాత్ర జీరో.. ఈటలకు సపోర్టు చేసేందుకు రాలేదు.. నిజాలు చెప్పేందుకు వచ్చాను.. ఈటల కేసీఆర్ ను ప్రొటెక్ట్ చేశారు అంటే వంద శాతం తప్పు.. గులాబీ జెండా అందరిదీ అంటే ఈటలను తన్ని వెళ్లగొట్టారు అని ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు.

# ఈటల వాంగ్మూలం అసత్యం

- కాళేశ్వరం కమిషన్ దగ్గర తన పేరు ప్రస్తావనపై స్పందించిన మంత్రి తుమ్మల..
- బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ కాళేశ్వరం కమీషన్ కు ఇచ్చిన వాగ్మూలం అసత్యం..
- కాళేశ్వరం నిర్మాణానికి నాకు సంబంధం లేదు: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్ జూన్ 07(సిద్దిపేట పవర్):**

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సెక్రటేరియట్ లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ కాళేశ్వరం కమీషన్ కు ఇచ్చిన వాగ్మూలం అసత్యం అన్నారు. అలాగే, కాళేశ్వరం కమిషన్ దగ్గర తన పేరు ఎందుకు ప్రస్తావించారో తెలియదన్నారు. ఈటల అనాలోచితంగా ఇచ్చారా? చాలా రోజులు అయ్యింది కాబట్టి అలా ఇవ్వాల్సి వచ్చిన పరిస్థితులు దాపురించాయా? అని అనుమానం వ్యక్తం చేశారు. కాళేశ్వరం కమీషన్ అడిగిన ప్రశ్నలకు ఈటల ఇచ్చిన సమాధానాలు వాస్తవ దూరంగా ఉన్నాయి.. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం కోసం వేసిన సబ్ కమిటీ కాదు.. పెండింగ్ ప్రాజెక్టుల కోసం సబ్ కమిటీ వేశారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

ఇక, సబ్ కమిటీ నాలుగు ప్రాజెక్టుల నిర్మాణాలపై నిర్ధారణ చేసి నివేదిక ఇచ్చింది అని మంత్రి తుమ్మల అన్నారు. కాళేశ్వరం నిర్మాణానికి సబ్ కమిటీ నివేదిక ఇచ్చిందని ఈటల రాజేందర్ చెప్పడం అబద్ధం.. కాళేశ్వరం నిర్మాణం కోసం క్యాబినెట్ ఆమోదానికి ఎప్పుడూ రాలేదు అని తేల్చి చెప్పారు. ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లతో మాత్రమే కాళేశ్వరం నిర్మాణం జరిగిందని ఆరోపించారు. ఈటల చెప్పిన విషయాలు ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు తీసుకు వెళ్లాయి.. అలా తప్పుడు సంకేతాలు వెళ్ళొద్దనే నేను మీ ముందుకు వచ్చాను.. ఆ తప్పును ఈటల ఎందుకు తన భుజాల మీదకు వేసుకోవాల్సి వచ్చిందో అర్థం చేసుకోవాలని తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

అయితే, నా 43 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఎప్పుడూ తప్పు చేయలేదు అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పుకొచ్చారు. కాళేశ్వరం కమిషన్ ముందు ఈటల చెప్పిన సమాధానాలు చూసి బాధ, అనుమానం వ్యక్తమయ్యాయి.. నేనే సుమోటోగా కాళేశ్వరం కమిషన్ కు సబ్ కమిటీ రిపోర్టు, ఇతర వివరాలు అందిద్దామని అనుకుంటున్నాను.. కాళేశ్వరం నిర్మాణానికి నాకు సంబంధం లేదని తేల్చి చెప్పారు. ఇంకా హరీష్ అబద్ధాలు ఆడాలని చూస్తే.. అబద్ధాల హరీష్ అవుతాడు అని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం విషయం క్యాబినెట్ ముందుకు వచ్చినట్లు ఏదైనా ఆధారాలు ఉంటే చూపండి అని మంత్రి తుమ్మల సవాల్ విసిరారు.



# నేడే తెలంగాణ కేబినెట్ విస్తరణ..

- కేబినెట్ లో కూడికలు, తీసివేతలపై కాంగ్రెస్ అధిష్టానం తీవ్ర కసరత్తు..
- ఇద్దరు మంత్రులను తప్పించే ఆలోచనలో ఏఐసీసీ..
- సామాజిక న్యాయం కూర్పులో భాగంగా మార్పులు చేర్పులు.

**హైదరాబాద్ జూన్ 07(సిద్దిపేట పవర్):**

నేడే తెలంగాణ రాష్ట్ర కేబినెట్ విస్తరణ జరిగే అవకాశం ఉంది. నిన్న ఢిల్లీకి వెళ్లి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ.. ఈరోజు రాత్రికి హైదరాబాద్ రానున్నారు. అయితే, కొత్తగా కేబినెట్ లోకి ముగ్గురిని తీసుకునే అవకాశం కనిపిస్తుంది. మంత్రివర్గంలో కూడికలు, తీసివేతలపై కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తీవ్ర కసరత్తు చేస్తుంది. ఇద్దరు మంత్రులను తప్పించే ఆలోచనలో ఏఐసీసీ ఉన్నట్లు టాక్. సామాజిక న్యాయం కూర్పులో భాగంగా మార్పులు చేర్పులు చేయబోతున్నట్లు సమాచారం. డిప్యూటీ స్పీకర్ నియామకం కూడా పూర్తి చేయాలని యోచనలో తెలంగాణ ప్రభుత్వం ఉంది.

అయితే, కేబినెట్ లోకి ముగ్గురు లేదా నలుగురు మంత్రులను తీసుకునే అవకాశం ఉంది. కేబినెట్ విస్తరణలో రెడ్డి సామాజిక వర్గం నుంచి కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి, సుదర్శన్ రెడ్డిలు ఉండగా, బీసీ సామాజిక వర్గం నుంచి వాకిటి శ్రీహరి, మాల సామాజిక వర్గం నుంచి గడ్డం వివేక్, మాదిగ సామాజిక వర్గానికి చెందిన అడ్లూరి లక్ష్మణ్ లకు చోటు దక్కే అవకాశం ఉందని సమాచారం. అలాగే, ఎమ్మెల్సీ ఎన్నికల తర్వాత మైనార్టీకి మంత్రి పదవి చోటు దక్కనుంది. మరోవైపు, మాదిగ, లంబాడ సామాజిక వర్గానికి మంత్రివర్గంలో చోటు కల్పించాలని హైకమాండ్ ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. రాత్రికి మార్పులు చేర్పులపై అధిష్టానం స్పష్టత ఇచ్చిన తర్వాత మంత్రి వర్గంలో ఎవరికి చోటు లభించనుందో తెలుస్తుంది.



# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

- ముఖ్యఅతిథులుగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్,
- బిజెపి మండల అధ్యక్షులు అత్తాపురం మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల సమావేశం,
- స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయండి,

**షాద్ నగర్ ప్రతినిధి, జూన్ 07 (సిద్దిపేట పవర్):** కొత్తూరు మండల కేంద్రంలో పెప్పరస్ పోర్ట్ లో భారతీయ జనతా పార్టీ కొత్తూరు మండల అధ్యక్షులు అత్తాపురం మహేందర్ రెడ్డి అధ్యక్షతన మండల కార్యవర్గ సమావేశం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ గారు పాల్గొని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ గారు 11 సంవత్సరాల సుపరిపాలన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాలని సూచించారు ఈ దేశం సురక్షంగా సుభిక్షంగా ఉండాలంటే ప్రపంచంలో నెంబర్ వన్ గా ఎదగాలంటే భారతీయ జనతా పార్టీ ద్వారా సాధ్య పడుతుందని ప్రజలకు తెలపాలన్నారు పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మాతృ వందనం పేరుతో ప్రతి కార్యకర్త మొక్కలను నాటి సంరక్షించాలని తెలిపారు రాబోయే యోగా దినోత్సవం అన్ని గ్రామాలలో నిర్వహించేందుకు తగిన కసరత్తును చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా కౌన్సిల్ మెంబర్ మంగలి రమేష్,ప్రతాప్ రెడ్డి, భావండ్ల మాణిక్యం,రఘుపతి రెడ్డి,వనం శ్రీనివాస్,గణేష్,శివలింగం,నరసింహ, హనుమంతు నాయక్,లింగం నాయక్, జలు కుమార్,శ్రీధర చారి,కిరణ్, రాఘవేంద్ర గుప్తా,విక్రమ్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి,వరుణ్ గౌడ్, ప్రశాంత్, శ్రావణ్,వనం జంగయ్య,పాముల మురళి తదితరులు పాల్గొన్నారు.




# హ్యాండ్ బాల్ పోటీల్లో నాలుగవ స్థానం సాధించిన మద్దూరు మండల క్రీడాకారులు

**మద్దూర్ జూన్ 06 (సిద్దిపేట పవర్):**

సిద్దిపేట జిల్లా మద్దూరు మండల క్రీడాకారులు, నిన్నటి వరకు నల్లగొండ జిల్లాలో నీ మంగళి పల్లి లో జరిగిన రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో మద్దూరు క్రీడాకారులు నాలుగవ స్థానం బౌహుమతి సాదించినారు. ఎంతో గర్వకారంగా ఉంది అని కోచ్ మల్లేశం ముందు ముందు మొదటి స్థానం రావాలని కోరుకున్నారు.





## అధ్యక్షుడిని సన్మానించిన ఎమ్మెల్యే

**చేర్యాల, జూన్ 7 (సిద్ధిపేట పవర్)**

చేర్యాల మండలం అర్జునపట్ల గ్రామానికి చెందిన సింగపాక లింగం మౌలాలి లోని నవోదయ నగర్ సంక్షేమ సంఘం ఎన్నికల్లో అధ్యక్షుడు గా గెలిచాడు.. ఈరోజు వారిని స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నవోదయ నగర్ అభివృద్ధి కొరకు కృషి చేస్తానని తెలిపారు.. అదే విధంగా గెలిచిన అధ్యక్ష కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు..అధ్యక్షుడు సింగపాక లింగం మాట్లాడుతూ మాకు శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు అని, నాకు నా కార్యవర్గానికి ఓట్లు వేసి గెలిపించిన నవోదయ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.. ఎమ్మెల్యే సహకారంతో నవోదయ నగర్ అభివృద్ధి కి నా శాయశక్తుల పాటుపడతానని సింగపాక లింగం తెలిపారు..కార్యక్రమంలో కార్పొరేటర్ జారిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండ్ల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పేద రెడ్డి విద్యార్థులకు చేయూత...

- 10 లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం
- రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు

**సిద్దిపేట జూన్07**

విద్యలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచే నిరుపేద రెడ్డి విద్యార్థులకు రెడ్డి సంక్షేమ సంఘం(రంగదాం పల్లి) అండగా నిలుస్తుందని రెడ్డి సంక్షేమ సంఘం ప్రతినిధులు అన్నారు. ఇటీవల జరిగిన పదవ తరగతిలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన పలువురు విద్యార్థులను రెడ్డి సంక్షేమ సంఘంలో శనివారం నాడు ఘనంగా సన్మానించి మొమెంటో, ఒక్కొక్కరికి రూ.5000 నగదును అందచేశారు. ఈసందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ నిరుపేద రెడ్డీ విద్యార్థులకు విద్యా పరంగా అన్ని విధాల సహకారాన్ని అందించేందుకు ఎప్పుడు సిద్ధంగా ఉంటామన్నారు.. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు మాణిక్య రెడ్డి, అధ్యక్షుడు వంగ తిరుమల రెడ్డి, ప్రధాన కార్యదర్శి సద్ది నాగరాజు రెడ్డి, ప్రతినిధులు రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## దుబ్బాకలో ఊపందుకున్న చాపల సంత

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ జూన్ 7**

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పట్టణ కేంద్రంలో శనివారం నాడు కూరగాయల కన్నా షాపుల మార్కెట్ జోరుగా రూపొందుకున్న సంత ఎప్పుడు లేని విధంగా దుబ్బాక మార్కెట్లో మత్స్యకారులు లెక్కలేని విధంగా సంతను పెంచుకున్నారు. ఆదివారం మిర్గం ముందే అంగడి సంతాలో కూరగాయలను వదిలేసి చాపల కొనుగోలు వివిధ గ్రామల ప్రజలు ప్రతి గ్రామంలో ఉన్న మత్స్యకారులు మృగం అంటే సంతాగా ఎంచుకొని ఇవ్వని చూడకుండా ముందే డబ్బులు దంచుకుంటున్న మత్స్యకారులు. కులవృత్తి ప్రతి గ్రామంలో మత్స్యకారులకు అందరూ అనుకూలంగా ఉన్న దందా కోసమే చేపల సంత శనివారం అంగడి లో మత్స్యకారులు నిజామాబాద్ జిల్లా బీబీపేట. దుబ్బాక నియోజకవర్గం మిరుదొడ్డి. నూతన మండలం అక్బర్ పేట భూంపల్లి దుబ్బాక పట్టణ వివిధ గ్రామాల మత్స్యకారులు దండగా ఎంచుకొని అమాయక ప్రజలపై డబ్బులు లెక్కచేయకుండా కిలోలపై పైసలు దండుగూడెం సరికాదని వివిధ గ్రామాల ప్రజలు ఆరోపించారు. నేడు ఆదివారం రోజున ప్రతి గ్రామంలో పెద్ద చెరువులపై చేపలు మత్స్యకారుల ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో చేపల సంత ఏర్పాటు చేస్తారని ఆయన దుబ్బాక సంత అంటేనే ప్రజలకు భయాందోళనకు గురవుతున్నారని వాపోయారు కిలో 100 రూపాయలు ఉండేది 150 నుంచి 200 వరకు వసులకు పాల్పడుతున్న మత్స్యకారులు. రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల కోసం ప్రవేశపెట్టిన తెలంగాణ ప్రభుత్వం మత్స్యకారులు ప్రతి గ్రామంలో ఉన్న వృత్తి కోసం కాదు గంగా కోసం ఎంచుకుంటున్నారని దుబ్బాక అంగడి సంతాలు ఎప్పుడు లేని విధంగా శనివారం రోజున దుబ్బాకలో సంత ఏర్పాటు చేసిన సందర్భంగా ప్రజలపై వసూళ్లకు పాల్పడుతున్నారని అంగడికి వచ్చే ప్రజల ఆరోపణ







# కబ్జాలో చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

- రైతు దువ్వాల లింగయ్య ఆరోపణ
- ఎన్నిసార్లు పిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు

**జూన్ 07 ( సిద్దిపేట పవర్ )**

తనకు సంబంధించిన భూమిలో లక్ష్మీ మెగా టౌన్ షిప్ అక్రమంగా కబ్జా చేసి వెంచర్ వేశారని సిద్దిపేట జిల్లా నంగునూర్ మండలం ముండ్రాయి గ్రామానికి చెందిన రైతు దువ్వల లింగయ్య ఆరోపించారు. ఈ సందర్భంగా దువ్వల లింగయ్య, అతని కుమారుడు దువ్వల రాజు మీడియాతో మాట్లాడుతూ ముండ్రాయి గ్రామంలోని సర్వే నంబర్ 170లో తమకు సంబంధించిన ఒక ఎకారా ఒక గుంట(41 గుంటలు)కబ్జాకు గురైందని వాపోయాడు. అక్రమంగా తన భూమిలో నాంచార్ల పరిపూర్ణ చారి, మాధవ శెట్టి బలరాములు, శేఖర్ కమ్మగోని, నాంచార్ల బ్రహ్మచారి, తోట బాబు, తోటరామ్ కలిసి హైదరాబాద్ డిటిసిపి అప్లికేషన్ తోవెంచర్ చేశారని ఆరోపించారు. తమకు న్యాయం చేయాలని కోరారు. వెంచర్ చేసిన ప్లాన్ ప్రకారం 13 ఎకరాల 404 సెంట్లు మాత్రమేనని, అక్రమంగా వెంచర్ వేసిన దానితో కలుపుకుని 14 ఎకరాల 10 గుంటలు ఉందని చెప్పారు. ఒక ఎకరం భూమి కబ్జా చేశారని, తమ భూమి ఉందని అడుగగా మాట్లాడు దాం నీ భూమి ఎటు పోదని అన్నారని తెలిపారు. పలు మార్లు సిద్దిపేట డీ టీ సీ పీ లో పిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందని అన్నారు నిబంధనల ప్రకారం 12 అడుగుల గోడ నిర్మించకూడదని తాను వేసిన ఆర్టిఐ సమాచారం లో ఉన్నదని తెలిపారు. గోడ నిర్మించకూడదని అడిగితే ఏం చేస్తావో చేసుకో అన్నారని తెలిపారు. ఇదివరకు ఉన్న పానాది నక్ష బాటలను పూర్తిగా లేకుండా చేశారని అన్నారు. తమ భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకుని తమకు రావలసిన భూమి ఇప్పించాలని అధికారులను కోరారు.



## కిసాన్ మేళ కార్యక్రమకు బయలు దేరిన రైతులు

**నంగునూరు, జూన్ 07 (సిద్దిపేట పవర్)**

వ్యవసాయ, ఉద్యానవన, పట్టు, పశుసంవర్ధక, బ్యాంకింగ్ మొదలగు శాఖలతో పాటుగా ఇతరత్రా ప్రభుత్వరంగ శాఖలకు సంబంధించి మరియు ప్రైవేట్ రంగ సంస్థలు అయిన బిందు, తుంపర సేద్యం, విత్తనాలకు సంబంధించిన కంపెనీలు, వ్యవసాయ యంత్రాలకు సంబంధించిన కంపెనీలు వారి నూతన పరికరాలు ఆవిష్కరణలకు సంబంధించి ఈ కిసాన్ మేళా లో ఏర్పాటు చేసి 150 స్టాల్స్ లో ప్రదర్శిస్తున్నారు. ఇది రైతులకు గొప్ప సువర్ణావకాశంగ నర్మేట్ట క్లస్టర్ నుండి రైతులందరూ పెద్ద ఎత్తున బయలు దేరారు. ఈ కార్యక్రమంలో ఏ ఇ ఓ పవన్ కుమార్, నర్మేట, అప్పలయిచెరువు, మెసంపల్లి రైతులు పాల్గొన్నారు.

## అబద్దాలు మాట్లాడడంలో రేవంత్ రెడ్డిని మించిన ఉత్తంకుమార్ రెడ్డి

**బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు**

**సిద్దిపేట పవర్ గజ్వెల్ నియోజకవర్గం:** అబద్దాలు మాట్లాడడంలో రేవంత్ రెడ్డి ని మించిన ఉత్తమ్ కుమార్ రెడ్డి అని తెలంగాణ ప్రభుత్వం ఎంతో ఘనంగా ప్రకటించిన ఆరు గ్యారెంటీలను పూర్తిగా మర్చిపోయిందని రాష్ట్రంలోని కాంగ్రెస్ నేతలు గాలి మోటార్ లో తిరుగుతూ గాలి మాటలు మాట్లాడుతున్నారని టిఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు కొండపోచమ్మ మాజీ డైరెక్టర్ దాచారం కనకయ్య ఆరోపించారు.శుక్రవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులతో కలిసి పత్రిక విలేఖల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎంతో ఘనంగా ప్రకటించిన ఆరు గ్యారంటీలను పూర్తిగా మరచిపోయిందని, రాష్ట్రంలోని కాంగ్రెస్ నేతలు గాలి మోటార్పై తిరుగుతూ, గాలి మాటలు మాట్లాడుతున్నారని ఆరోపించారు. తాము ఏదో చేస్తున్నామని చెప్పుకునేందుకు క్యాబినెట్ మీటింగ్ నిర్వహించారని అది తీవ్ర నిరాశనే మిగిల్చిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఒక్క డీఏ ఇచ్చేందుకు ముచ్చటగా మూడు కమిటీలు వేశారని, దీనిపై క్యాబినెట్లో ఐదు గంటల పాటు చర్చించడం అవసరమా అని వారు ప్రశ్నించారు.రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులను నిట్ట నిలువునా ముంచుతున్నదని ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగులకు తక్షణమే మూడు డీఏలు చెల్లించాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తున్నదన్నారు. సక్రమంగా పనిచేస్తున్న ఉద్యోగులపై రాష్ట్ర ప్రభుత్వం కేసులు పెడుతున్నదని, పలు గ్రామాల్లో గ్రామ పంచాయతీ కార్యదర్శులు అప్పులు తెచ్చి, గ్రామాభివృద్ధికి పాటు పడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అబద్ధాలు చెప్పడంలో సీఎం రెవంత్ రెడ్డిని మించిపోతున్నారని ఎద్దేవా చేశారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఏది మాట్లాడిన అబద్ధమేనని, సీఎం రేవంత్ రెడ్డి, ఉత్తమ కుమార్లు ఏపీ సీఎం చంద్రబాబుకు దాసోహం అయ్యారని ఆరోపించారు, గంధమల్లకు ఎట్లా కొబ్బరి కాయ కొడుతున్నవు గంధమల్ల, మల్లన్నసాగర్, రంగనాయర్ సాగర్, మిడ్ మానేర్, ఎల్లంపల్లి ఇదంతా కాళేశ్వరం కాదా రేవంత్ రెడ్డి. కుప్పకూలింది అని ప్రచారం చేసావు. కాళేశ్వరం కూలితే గంధమల్లకు గోదావరి జిలాలు ఎలా వస్తాయి.నువ్వు ఇన్ని రోజులు చేసిన ప్రచారం శుద్ద తప్పు అని తేట తెల్లమైంది.నువ్వు చేసింది అదంతా గోబెల్స్ ప్రచారం మూసీలో గోదావరి నీళ్లు పోస్తా అంటవు, ఎట్ల సాద్యమైతది రేవంత్ రెడ్డి అని అన్నారు.రాజకీయాల కోసం మాట్లాడటం తప్ప ఆయన మాటల్లో నిజం లేదు. కాళేశ్వరం లో రెండు పిల్లర్లు కుంగినయి, చిత్తశుద్ధి ఉంటే రెండు నెలల్లో చేయొచ్చన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కొబ్బరికాయ కొట్టే గంధమల్లకు నీళ్లు ఎట్లా వస్తాయి. కాళేశ్వరం కాదా సమాధానం చెప్పు. నువ్వు మూసీలో పొస్తానంటున్న నీళ్లు కాళేశ్వరంవా కావా సమాధానం సీఎం రేవంత్ రెడ్డి చెప్పాలన్నారు. రాష్ట్ర ప్రజలను, ప్రభుత్వ ఉద్యోగులను నిరాశ పరిచింది కేబినెట్ నిర్ణయాలు అని అన్నారు.గ్రామాల్లో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలో ఇప్పటివరకు వడ్లు పోయిన దాఖలు లేవాలనీ ఆయన మడ్డిపడ్డారు. అందాల పోటీల మీద ఉన్న శబ్ద రైతుల పట్ల లేదని ఇలాంటి సోయి తప్పిన సీఎం ఎవరైనా ఉన్నారంటే అది రేవంత్ రెడ్డి అని విమర్శించారు.మాజీ సీఎం కేసీఆర్ పామ్ హౌసులు ఉన్నాయి అని పదేపదే అంటున్నావ్ మీకు పామ్ హౌస్ లు లెవ్వ అని విమర్శించారు.ఈ కార్యక్రమంలో ధర్మారం గ్రామ మాజీ సర్పంచ్ పిట్టల రాజు ముదిరాజ్ మండల బి ఆర్ ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు బత్తిని శ్రీను,మాజీ వార్డు సభ్యులు మచ్చ గణేష్,బి ఆర్ ఎస్ పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షులు బాలకృష్ణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు భాస్కర్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.





## భక్తి శ్రద్ధలతో బక్రీద్

**చేర్యాల, జూన్ 7 (సిద్దిపేట పవర్)** చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలో బక్రీద్ పండుగను ముస్లిం లు భక్తి శ్రద్ధలతో చేసుకున్నారు..ఈ సందర్భంగా మజీద్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ముజీబ్ మాట్లాడుతూ ముస్లిం లు పవిత్రంగా జరుపుకునే పండుగలలో బక్రీద్ ఒకటి, ఈ పండుగా సందర్భంగా మేము ఆ అల్లా ను ప్రార్థించి ఆయన దీవెనలు తీసుకోవడం జరిగింది అని తెలిపారు..కార్యక్రమంలో హైమద్ మౌలానా ఇమామ్, ఖలీల్ హబీబ్, ఇర్షాద్, జాంగిర్, అజీముద్దీన్, అక్బర్, గోరు, సద్దాం హుస్సేన్, హర్షద్, అజ్గర్ షాదుల్లా బాబా తదితరులు పాల్గొనడం జరిగింది

## గుర్రం పల్లి దళితుల పై దాడి చేసిన నిందితుల పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలి

**దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి మెట్ల. శంకర్ డిమాండ్**



**చిన్నకోడూర్, జూన్ 7(సిద్ధిపేట పవర్):**గుర్రం పల్లి దళితుల పై దాడి చేసిన నిందితుల పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలనిదళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) డిమాండ్ .దళిత బహుజన ఫ్రంట్,ఈ సందర్భంగా దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి మెట్ల .శంకర్ మాట్లాడుతూ ఇటివల గ్రామంలో జరిగిన బొండ్రాయి ఉత్సవాలలో దళితేతర యువకులు డ్యాన్స్ చెస్తు ఆడ పిల్లలపై పడబొతుంటే అడ్డుకున్న దళిత యువకుడు ప్రవిణ్ అడ్డుకొని దాడికి ప్రయత్నించారు. మరుసటి రోజు గ్రామ పంచాయతి వద్ద పోన్ మాట్లాడుతుండగా రజనికాంత్,నవిన్ రెడ్డి,దేవెందర్ గౌడ్ ,హరి ,సందిప్ లు బండ రాయితో దాడి చెస్తుండగా అడ్డుకొని పొయిన ప్రవిణ్ తమ్ముడు శ్రీనివాస్ పై బండ రాయి,బండి తో దాడి చేసి చెయి విరగొట్టి హత్య యత్నం చేశారన్నారు. ఈ సంఘటన పై చౌదరిగూడెం పోలీసులకు పిర్యాదు చేసిన నిందితుల పై కేసు నమోదు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్న అరన్నారు.నిందితుల పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేసారు. దళితులకు రక్షణ కల్పించాలన్నారు. పోలీసులు నిర్లక్ష్యం విడనాడకపోతే ఆందోళన తప్పదన్నారు. గతంలో దుర్గ మాత ఉత్సవాలలో సైతం దాడి జరిగిందన్నారు.ఎస్సీ ల భూములను సైతం అక్రమిస్తున్నారన్నారు.ఈ ఘటన ల పై అట్రాసిటి కేసులు అయినప్పటికి నిందితులను అరెస్టు చెయలేదన్నారు. లేని పక్షాన. దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.

## న్యాయవాది బాపూరావు కుటుంబాన్ని పరామర్శించిన ప్రొఫెసర్ కాసిం

**దుబ్బాక సిద్దిపేట పవర్ జూన్ 7** ఎడమైన లక్ష్మమ్మ మరణించిన వార్త తెలుసుకొని న్యాయవాది కుటుంబాన్ని పరామర్శించిన సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం గంభీర్ పూర్ గ్రామానికి చెందిన సీనియర్ న్యాయవాది ఏ బాపూ రావు మాతృమూర్తి ఏ లక్ష్మమ్మ స్వర్గస్తురాలు అయిన విషయం తెలుసుకొని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచిన ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చింతకింది కాశీం సార్ హైకోర్టు న్యాయవాది స్నేహలత సిద్దిపేట జిల్లా కోర్టు న్యాయవాది రవిబాబు న్యాయవాది కనకయ్య వారి కుటుంబానికి తగాడ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు మేదరి నర్సింలు సీనియర్ జర్నలిస్టు లక్ష్మణ్ చిన్ననాటి మిత్రుడు నరసయ్య షపాల్గొన్నారు



# ఉపాధి కూలీలకు చట్టాలపై అవగాహన

**సిద్దిపేట అర్బన్:**

త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మిట్టపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి సైబర్ నేరాల గురించి గుడ్ టచ్ బ్యాడ్ టచ్, సామాజిక రుగ్మతల గురించి సిద్దిపేట షీటీమ్ బృందం ఏఎస్ఐ కిషన్, మహిళా కానిస్టేబుల్ మమత, కానిస్టేబుళ్లు లక్ష్మీనారాయణ, ప్రవీణ్ సిబ్బంది అవగాహన కల్పించారు. మహిళలకు ఏ రకమైన ఇబ్బందులు జరిగిన మహిళలు మౌనం వీడి పోలీసులకు తెలియపరచాలని సూచనలు చేశారు. మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరుగుతుందని తెలిపారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.అపరిచితుల వ్యక్తుల మాటలు నమ్మవద్దని సూచించారు. ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి అమాయక ప్రజలను చూసి ఇది ఇస్తాము అది ఇస్తాము కొన్ని డబ్బులు పెడితే ఎక్కువ డబ్బులు వస్తాయి అని మోసం చేసేవారు ఉంటారు జాగ్రత్తగా ఉండాలని కోరారు. ప్రజలకు మహిళలకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్ మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత. గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. స్కూల్ వెళ్లే పిల్లల ప్రవర్తన గమనిస్తూ ఉండాలని సూచించారు, సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దు సూచించారు. రాత్రి సమయాలలో ఇంటికి తాళం వేసి ఇంటి ముందర లేదా డాబాపై పడుకునే అలవాటు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మహిళలు వ్యవసాయ పనులపై ఒంటరిగా వెళ్లేటప్పుడు వంటిపై బంగారం ఉంటే దొంగతనం జరిగే అవకాశం ఉంటుంది జాగ్రత్త పడాలి మహిళలను ఎవరైనా వేధింపులకు



గురి చేస్తే అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమములో ఫీల్డ్ అసిస్టెంట్ కనకయ్య, ఉపాధి హామీ పథకం కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## కిసాన్ మేలకు తరలి వెళ్లిన రైతులు.

**సిద్దిపేట పవర్ చేర్యాల7జూన్**

సిద్దిపేట జిల్లా చేర్యాల మండల పరిధిలోని కడవెరుగు రెవెన్యూ పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో కిసాన్ మేళాకు హుస్నాబాద్ కు పెద్ద ఎత్తున రైతులు తరలి వెళ్లారు . ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కత్తుల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ. వ్యవసాయ రంగంలో శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు తెలుసుకోవడానికి, కొత్త వంగడాలను పరిశీలించడానికి, వ్యవసాయ రంగంలో ఆధునికత వ్యవసాయ అనుబంధ శాఖల గూర్చి తెలుసుకోవడం కోసం హుస్నాబాద్ కు తరలి వెళ్లడం జరుగుతుందని అని అన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రావ్య, కమలాకర్ రెడ్డి, నరేష్, నరసయ్య, ఆరుట్ల లింగం, లింగంపల్లి దేవదానం, మరి కొండ పోచవ, దుబ్బాక లక్ష్మి, దుబ్బాక ఎల్లవ్వ, జినూకల రేణుక, మరికొండ లక్మి, లింగంపల్లి బాబు, కొక్కొండ రాములు, లింగంపల్లి దేవదానం, కొక్కొండ మల్లేశం, దుబ్బాక నరసయ్య, కొక్కొండ నరేష్, ఎం నరసయ్య, కత్తుల భాస్కర్ రెడ్డి, తుప్పుడు నరసయ్య, చిలుకల కమలాకర్ రెడ్డి, పోరెడ్డి వెంకటేశం, కొక్కొండ నరేష్, తదితరులు తరలి వెళ్లారు.




## కిసాన్ మేలకు భారీగా తరలి వెళ్ళిన రైతులు....

**సిద్దిపేట పవర్ ముస్త్యాల 7 జూన్**

సిద్దిపేట జిల్లా చేర్యాల మండల పరిధిలోని ముస్త్యాల చుంచనాకోట వీరన్న పేట గ్రామ రైతులు కిసాన్ మేళాకు హుస్నాబాద్ కు పెద్ద ఎత్తున రైతులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు మార్కెట్ డైరెక్టర్ బైరగోని భాను మాట్లాడుతూ. వ్యవసాయ రంగంలో శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు తెలుసుకోవడానికి, కొత్త వంగడాలను పరిశీలించడానికి, వ్యవసాయ రంగంలో ఆధునికత మరియు వ్యవసాయ అనుబంధ శాఖల గూర్చి తెలుసుకోవడం కోసం హుస్నాబాద్ కు తరలి వెళ్లడం జరుగుతుందని అని అన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ప్రవీణ్ కుమార్,మాజీ సర్పంచ్ వెంకట్ స్వామి గ్రామ శాఖ అధ్యక్షులు గూడెపు మైసయ్య మురళి, ఎస్ నరసయ్య, పెద్దింటి అంజయ్య, ఈరి భూమయ్య, అల్లిబిల్లి నరేష్ , యూత్ ప్రెసిడెంట్ వినయ్,బాబు, పెంటయ్య తదితరులు తరలి వెళ్లారు.

## రైతు మహోత్సవ కార్యక్రమానికి భారీగా తరలి వెళ్లిన రైతులు

**సిద్దిపేట పవర్ నంగునూరు జూన్ 07:** శనివారం రోజున సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం వెంకటాపూర్ గ్రామం నుండి హుస్నాబాద్ లో జరుగుతున్నటువంటి రైతు మహోత్సవ సభకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత సండెబోయిన తిరుపతి ఆధ్వర్యంలో వెంకటాపురం రైతులు,తిమ్మాయపల్లి రైతులు, కోనాయపల్లి రైతులు, భారీగా తరలి వెళ్లడం జరిగిందన్నారు కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షాన సాగు పద్ధతి పై వినూత్న రీతిలో పంటలు పండించుకునే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు రైతు సభల ద్వారా రైతులకు అవగాహన కలిగి మంచి పంటలు పండించుకొని లాభాలు పొందడానికి అనుగుణంగా రైతు మహోత్సవ సభ ఎంతగానో ఉపయోగపడుతుందనీ అన్నారు ఈ కార్యక్రమంలో అధికారులు ఏవో ప్రేమ్ సాగర్ వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొనడం జరిగింది




## ప్రధాన మంత్రి మోడీ నాయకత్వం లో భారత దేశం అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ గా అవతరించింది

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :** గజ్వేల్ మండల బిజెపి అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ అధ్యక్షతన బిజెపి మండల సంకల్ప సభ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమముకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర నాయకులు ఏల్లు రాంరెడ్డి, ఏరుప్పుల వెంకటరమణ ,ఉప్పల మధుసుధన్ ,మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ మాట్లాడుతూ 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం దృఢ సంకల్పంతో సాకారమైన అనేక లక్ష్యాలను గురించి, ఆయన నాయకత్వంలో బిజెపి కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన అద్భుతమైన పథకాలను ప్రజలకు చేరవేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉంటుంది అన్ని దానికి అనుగుణంగా మండలం లో ప్రతి బూతు స్థాయి వరకు మోడీ కార్యక్రమాలను పథకాలను తీసుకువెళ్లాలని ఈ సమావేశంలో సూచన చేయడం జరిగింది. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమర్థవంతమైన నిర్ణయాత్మక నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలో నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. వికసిద్భారత్ లక్ష్యం సహకారం దిశగా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతుంది అని అన్నారు, మరియు ఎన్నో చారిత్రాత్మక విజయాలతో మోది ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుంది అని, ఈ చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకొని యావత్ దేశం ప్రధానమంత్రి అభినందనలు తెలుపుతుందని అని అన్నారు. అదేవిధంగా ఆపరేషన్ సీందూర్ చారిత్రాత్మక విజయం సాధించిన నేపథ్యంలో శక్తివంతమైన భారతదేశంలో చూసి యావద్దేశం గర్విస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు వాంజరి రాజు, బారు చంద్రయ్య,భాస్కర్ రెడ్డి, ప్రభాకర్, ఇప్ప స్వామి,రామకంత్ ,మహేష్ చారి మరియు గ్రామ బుతు అధ్యక్షులు బాసు రాజు కార్యక్రమ కన్వీనర్లు బారు అరవింద్, శ్రీకాంత్ గౌడ్ మండల నాయకులు అనిల్,రాజు, వినోద్, శివప్రసాద్ , స్వామి, లక్ష్మణ్, చందు, శ్యాం కుమార్, లక్ష్మీనారాయణ, నరసింహారెడ్డి చందు నగేష్ అరవింద్ రెడ్డి మండల ముఖ్య నాయకులు గ్రామ బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు అంతకు ముందు పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని మొక్కను నాటడం జరిగింది.






## ప్రశాంతంగా బక్రీద్

**సిద్దిపేట పవర్, సిద్దిపేట అర్బన్:**

జిల్లాలో బక్రీద్ ప్రశాంతంగా ముగిసింది. ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో శాంతి భద్రతలను పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ ఐపీఎస్ ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. జిల్లాలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, అంతటా ప్రశాంతంగా ఉండే విధంగా చూసుకున్నారు. ట్రాఫిక్ పలు అంశాల గురించి పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇక్బాల్ మీనార్ మజీద్ వద్ద, జిల్లా వ్యాప్తంగా ఉన్న మసీదుల వద్ద పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ప్రతి మజీద్, ఈద్గా వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. సిద్దిపేట పట్టణంలో సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, గజ్వేల్ పట్టణంలో గజ్వేల్ ఎసిపి నరసింహులు, హుస్నాబాద్ పట్టణంలో హుస్నాబాద్ ఏసిపి సదానందం, బందోబస్తును పర్యవేక్షించారు. టాస్క్ ఫోర్స్ ఏసిపి రవీందర్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా, గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి, హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, మరియు పోలీస్ అధికారులు సిబ్బంది బందోబస్తులో పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా బక్రీద్ ప్రార్థనలు ముగిశాయి.





## పెద్దమ్మ తల్లి దయతో సకాలంలో సమృద్ధిగా పంటలు పండి ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలి

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :** అమ్మ దయతో సకాలంలో వర్షాలు పడి సమృద్ధిగా పంటలు పండి పండిన పంటలకు గిట్టుబాటు ధర రావాలని అమ్మవారిని వేడుకోవడం జరిగిందని అన్నారు. శనివారం విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలతో పాటు మహా అన్న ప్రసాదం అందజేయడం జరిగిందని దౌల్తాబాద్ మండలం మాచిన్ పల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టా వేడుకలు వైభవంగా నిర్వహిస్తున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టా వేడుకలుమంగళవారం రోజున మొదలుకొని ఆదివారం వరకు నిర్వహించడం జరుగుతుందని శుక్రవారం రోజున విగ్రహాన్ని ప్రతిష్ఠించి, భక్తులకు అన్నప్రసాదం అందజేయడం జరిగిందని అలాగే, అమ్మవారి కల్యాణం, వడిబియ్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్క గ్రామాల ప్రజలు అందరూ హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందారని కోరారు. ఈ కార్యక్రమంలో మాచిన్ పల్లి గ్రామస్తులు, ముదిరాజ్ సంఘ సభ్యులు, మహిళలు, యువకులు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.



## గుండ్రెడ్ పల్లి లో ఘనంగా పెద్దమ్మ తల్లివిగ్రహాలు ప్రతిష్ట

**ముదిరాజ్ సంఘం సభ్యులు**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం:**

తూప్రాను మండలం గు గుండ్రెడ్ పల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టా వేడుకలు వైభవంగా నిర్వహిస్తున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ అమ్మ దయ ఉంటే అంతా మంచి జరుగుతుందని, పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టా వేడుకలునిన్నటి నుండి మొదలుకొని ఆదివారం వరకు నిర్వహించడం జరుగుతుందని ఆదివారం రోజున విగ్రహాన్ని ప్రతిష్ఠించి, భక్తులకు అన్నప్రసాదం అందజేయడం జరిగిందని అలాగే, అమ్మవారి కల్యాణం, వడిబియ్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. అమ్మ దయతో సకాలంలో వర్షాలు పడి సమృద్ధిగా పంటలు పండి పండిన పంటలకు గిట్టుబాటు ధర రావాలని అమ్మవారిని వేడుకోవడం జరిగిందని అన్నారు, ఈ కార్యక్రమంలో చుట్టుపక్క గ్రామాల ప్రజలు అందరూ హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాచిన్ పల్లి గ్రామస్తులు, ముదిరాజ్ సంఘ సభ్యులు, మహిళలు, యువకులు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.



## హ్యాండ్ బాల్ పోటీల్లో నాలుగవ స్థానం సాధించిన మద్దూరు మండల క్రీడాకారులు

**సిద్దిపేట పవర్ మద్దూర్ 7 జూన్**

సిద్దిపేట జిల్లా మద్దూరు మండల క్రీడాకారులు, నిన్నటి వరకు నల్లగొండ జిల్లాలో నీ మంగళి పల్లి లో జరిగిన రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో మద్దూరు క్రీడాకారులు నాలుగవ స్థానం బౌహుమతి సాధించినారు. ఎంతో గర్వకారంగా ఉంది అని కోచ్ మల్లేశం ముందు ముందు మొదటి స్థానం రావాలని కోరుకున్నారు.

